బీఆర్‌ఎస్ పథకాలు దేశానికి ఆదర్శం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. జుజాల్‌పూర్‌లోని హెచ్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నియోజకవర్గస్థాయి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల మహాసభ (ప్లీనరీ) నిర్వహించారు. అంతకుముందు బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో బీఆర్‌ఎస్ హయాంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా అమలు కావడంలేదన్నారు. నియోజకవర్గం తన హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని గర్వంగా చెబుతున్నానని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, సర్పంచ్, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మాణిక్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ నియోజకవర్గస్థాయి పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేసి పరుగులు పెట్టిస్తున్నారన్నారు. దీంతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారన్నారు. పింఛన్లు, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, రైతుబంధు తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎంజి రాములు, గుండప్ప, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, మొహియొద్దీన్, మంకాల్ సుభాష్, విజయ్‌కుమార్, మచ్చేందర్, రాచయ్యస్వామి, సుభాష్‌రావు, విజేందర్‌రెడ్డి, సంగమేశ్వర్, మంజుల, రమాదేవి, పుణ్యమ్మ, తాజొద్దీన్ పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్షలు ప్రారంభం

కొండాపూర్(సంగారెడ్డి): ఓపెన్ స్కూల్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా మంగళవారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్‌కు 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా పదవ తరగతికి 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. రెండవ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్షలలో భాగంగా మొదటి రోజు పదవ తరగతి అభ్యాసకులకు తెలుగు, ఇంటర్మీడియట్ అభ్యాసకులకు ఉదయం తెలుగు, ఉర్దూ పరీక్షలు నిర్వహించగా మధ్యాహ్నం ఇంటర్మీడియట్ అభ్యాసకులకు హిందీ పరీక్ష నిర్వహించారు. ఉదయం నిర్వహించిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 1295 మంది అభ్యాసకులకు 1173 మంది హాజరు కాగా 122 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఇంటర్మీడియట్‌లో 2632 మంది అభ్యాసకులకు 2368 మంది హాజరు కాగా 264 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షకు 477 మంది అభ్యాసకులకు 426 మంది హాజరు కాగా 51 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 91 హాజరుశాతం నమోదు కాగా ఇంటర్మీడియట్‌లో 90 హాజరు శాతం నమోదైంది. మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 89 హాజరుశాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

'అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా'


సంగారెడ్డి మున్సిపాలిటీలో..


సదాశివపేటలో..

సంగారెడ్డి మున్సిపాలిటీ: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో భారత రాష్ట్ర సమితి ప్రతినిధుల సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. బీఆర్‌ఎస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సభకు తరలిన ప్రజాప్రతినిధులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డిలో పీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ ప్రతినిధుల సభకు సదాశివపేట ప్రాంతం నుంచి వాహనాల్లో తరలివెళ్లారు. అదేవిధంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్, నసరీన్‌బేగం, రజీయాబేగం, గుండు రవికుమార్, విద్యాసాగర్‌రెడ్డి, నల్ల శివలక్ష్మి, వడ్ల మహేశ్వరి, సతాని లలిత, పులిమమాడి రాజు, పిల్లోడి విశ్వనాథం, పిచర్యాగడి రేణుక, ఆకుల శివకుమార్, రేష్మా, శ్రీనివాస్, ఇంద్రమోహన్‌గౌడ్, ముంతాజ్‌బేగం, కోఆప్షన్ మెంబర్ కోడూరి అంజయ్య తదితరులు తరలివెళ్లారు.

వైరల్ అవుతున్న వీడియో

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని పాత ఎంఐజీ కాలనీకు చెందిన ఓ బీఆర్‌ఎస్ నాయకుడు పలువురికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నట్లు ఓ బాధితుడు చెబుతున్న వీడియో మంగళవారం వైరల్‌గా మారింది.

బీఆర్‌ఎస్‌లో సర్పంచ్ చేరిక


పార్టీ నాయకులతో సర్పంచ్ మురళి

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన సర్పంచ్ మురళి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మాజీ ప్రొటెం స్పీకర్ భూపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఉపసర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం


నారాయణఖేడ్: నిరసన తెలుపుతున్న వీఓఏలు


జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న మల్లికార్జున్

నారాయణఖేడ్: ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించేవరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. సెర్ప్ ఉద్యోగులతో కలిసి మంగళవారం నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, వీవోఏ యూనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలను విస్మరిస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న వీఓఏల శిబిరాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, వీఓఏల యూనియన్ నాయకులు అశోక్, మంజుల, అన్నపూర్ణ, మాజీద్, లక్ష్మి, అనుసూయమ్మ పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లిలో వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకొని మంగళవారం వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అందోల్ డివిజన్ వీఓఏల సంఘం ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్, మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి, విజయలక్ష్మి, స్వప్న, సక్కుబాయి, శశికళ, సావిత్రి, అనుసూయ, స్వరూప, గోపాల్, నర్సింలు, సంజీవులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ఐకేపీ వీఓఏలు చేపట్టిన సమ్మెకు మంగళవారం బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. వీఓఏలతో పాటు బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, నర్సింగ్‌రావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వీఓఏల సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఝరాసంగం(జహీరాబాద్): సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా ఝరాసంగం ఐకేపీ కార్యాలయం ఆవరణలో మంగళవారం వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

మనూరు(నారాయణఖేడ్): సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మనూరులోని స్థానిక కార్యాలయం ఎదుట వీఓఏలు కళ్లకు గంతులు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఓఏలు విజయ్‌కుమార్, బ్రహ్మం, దత్తు, కవిత, విమల, పీరయ్య, సుజాత, సౌజన్య, నిర్మల, వసంత, బుజ్జమ్మ, రజిని, విఠల్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు


సదాశివపేట పట్టణంలో..


పటాన్‌చెరు టౌన్‌లో..


సదాశివపేట పట్టణంలో..


హత్నూర: జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం చిట్కుల్ గ్రామంలో నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, వార్డుసభ్యులు దుర్గయ్య, కృష్ణ,వెంకటేష్, భుజంగం, మురళీ, వెంకటేశ్, నర్సింగ్, రాజ్‌కుమార్, అంజనేయులు, నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామఅధ్యక్షులు ప్రశాంత్, మాజీ ఎంపీపీ శ్రీశైలం, నారాయణరెడ్డి, శ్రీను, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని ప్రతివార్డులో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని16వ వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, 20వ వార్డులో కౌన్సిలర్ ఆకుల శివకుమార్, 3వ వార్డులో కౌన్సిలర్ చౌదరి ప్రకాష్‌లతో పాటు 23 వార్డుల్లో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా మంగళవారం జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుమ్మడిదల గ్రామ మండల అధ్యక్షులు హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు, కౌన్సిలర్ హన్మంత్‌రెడ్డి, కార్మిక యూనియన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు.

కంది(సంగారెడ్డి): బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. పార్టీ ప్లీనరిని పురస్కరించుకొని మంగళవారం కంది చౌరస్తాలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శంకర్‌గౌడ్, ఎంపీటీసీ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హత్నూర మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఏఎస్ఏ చైర్మన్ దుర్గారెడ్డి, తోపాటు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం ,భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, భారతినగర్ కార్పొరేటర్ సింధు అదర్శ్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు.

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


రామచంద్రాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


జిన్నారం: బొల్లారంలో జెండావిష్కరిస్తున్న చంద్రారెడ్డి, నాయకులు


కంది: బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


జోగిపేట: నిరసన తెలుపుతున్న ఆర్టిజన్ కార్మికులు


పటాన్‌చెరు టౌన్: బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

జోగిపేట(అందోల్): విద్యుత్‌శాఖలోని ఆర్టిజన్‌ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్టిజన్ ఉద్యోగులు జోగిపేట డివిజన్ పరిధిలో విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా టీవీఈయూ హెచ్–82 యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నట్లు నాయకులు కార్తీక్, రాజేందర్‌కుమార్, జోగినాథ్, లక్ష్మణ్, రాజ్‌కుమార్, బాబూలాల్ తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల స్టాండింగ్ ఆర్డర్లను రద్దు చేసి ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్సనల్ పేను బేసిక్‌లో కలిపి 50 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించేంతవరకు విధులు బహిష్కరిస్తామని ప్రకటించారు. ఈ విషయమై జోగిపేట ట్రాన్స్‌కో డివిజన్ డీఈ శ్రీనివాస్ వివరణ ఇస్తూ డివిజన్ పరిధిలో 227 మంది ఆర్టిజన్ కార్మికులు ఉండగా 121 మంది విధులకు గైర్హాజరు అయినట్లు సాక్షికి తెలిపారు.

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ఏఈ కార్యాలయం పరిధిలో పనిచేసున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఎనిమిది మంది కార్మికులు విధులు బహిష్కరించి మంగళవారం సమ్మెలోకి వెళ్లారు. దీంతో విద్యుత్ సేవలకు అంతరాయం జరగకుండా రామచంద్రాపురం పోలీసులు విద్యుత్ కార్యాలయం ఎదుట బందోబస్తు నిర్వహించారు.

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ముదిరాజులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, విద్యాపరంగా రాణించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్, ఎట్టిగడ్డసంఘం గ్రామాల్లో మంగళవారం ముదిరాజ్ జెండా పండగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు ఉన్నత చదువులు చదివినప్పుడే అన్నిరంగాల్లో రాణిస్తారన్నారు. ముదిరాజ్ లను బీసీ డీ గ్రూపు నుంచి ఎ గ్రుపులోకి మారుస్తూ గత ప్రభుత్వం జీవో జారి చేసినా కొంతమంది స్వార్థపరుల వల్ల ఆజీవో అమలుకు నోచుకోలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి


నిరసన తెలుపుతున్న కార్మికులు

పటాన్‌చెరు టౌన్: ఉద్యోగ భద్రత కల్పించాలని సబ్ డివిజన్ పరిధిలోని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ ఔట్‌సోర్సింగ్ కార్మికులు పటాన్‌చెరు పట్టణంలోని కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ నెం14ను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులు సత్యనారాయణ, కుమార్, సితేష్, దినేశ్, వినోద్, వెంకటేశ్, విజయ్, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత


చెక్కు అందజేస్తున్న సర్పంచ్

రాయికోడ్(అందోల్): మండలంలోని ఔరంగానగర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మంగళవారం సర్పంచ్ నాగార్జున కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజు, శ్రీశైలం, గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంగన్‌వాడీ కేంద్రం వార్షికోత్సవాలు


చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేస్తున్న సర్పంచ్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని నందికంది అంగన్వాడీ 2 కేంద్రంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కుందెన రాజు, ఉపసర్పంచ్ సునీల్ హాజరైన చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ఆయా సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

ఘనంగా భావనారుషి జయంతి

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని మార్కండేశ్వర మందిరంలో మంగళవారం భావనా రుషి జయంతిని పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్, నాయకులు గడ్డం నాందేవ్, కానుకుంట్ల నర్సింలు, విఠల్, సుధీర్ బండారీ, విజయ్‌కుమార్, వెంకటయ్య, మల్లయ్య, ప్రకాష్, శివరాజ్, సగ్గం విటల్, నీలి రాజేష్, పండరి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శులను పర్మనెంట్ చేయాలి

వట్‌పల్లి(అందోల్): ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పంచాయతీ కార్యదర్శుల కాలపరిమితి ముగిసినందునా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పంచాయతీ కార్యదర్శులు తమ సెల్‌ఫోన్లలో పల్లె ప్రగతి యాప్‌ను డిలీట్ చేసి డీఎస్ఆర్ రిపోర్టును ఎంట్రీ చేయకుండా నిరసన చేపట్టారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించకుంటే ఈనెల 28 నుంచి సమ్మెకు దిగుతామన్నారు.

బొల్లారంలో సువార్త ఉజ్జీవ సభ

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని చర్చిబస్తీలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో సువార్త ఉజ్జీవ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్‌చైర్మన్ అనిల్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చర్చి అభివృద్ధితో పాటు క్రైస్తవుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ బలోపేతానికి కృషి

మనూరు(నారాయణఖేడ్): జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ పటిష్టతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని డోవూర్‌లో వివిధ పార్టీల నాయకులు వైఎస్సార్ తెలంగాణ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, ఎల్లప్ప, చిరంజీవి, రవి, రాములు, అంజయ్య, బాబు, సంజీవులు, కమ్మరి సాయిలు, శంకర్, సంగొండ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జహీరాబాద్ టౌన్: సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇంటింటికి కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపటినట్లు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు పట్టణంలో మే 3 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చివరిరోజు జహీరాబాద్ పట్టణంలో ముగింపుసభ ఉంటుందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు అజారొద్దీన్, మొగులయ్య, అఫ్జల్, విశ్వనాథ్, సుధాకర్, రాజు, మొహినొద్దీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నారాయణఖేడ్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అరెస్టును నిరసిస్తూ నారాయణఖేడ్‌లో మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మతో నిరసన ప్రదర్శన చేపట్టి దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా, స్థానిక నాయకులు మల్లేశం, రాములు, ఫయాజ్, సునీల్, సందీప్ పటేల్, రాజు, దాస్, నగేష్, సంతోష్, బాబు, ఎల్లయ్య, రాములు, సాయిలు, ఆనంద్, అంజయ్య పాల్గొన్నారు.

బొంబాయి కాలనీలో 'ముఖాముఖి'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో మంగళవారం కాలనీవాసులతో కలిసి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని మార్చాలని దోమల బెడద ఎక్కువ ఉండటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని విన్నవించగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ వెన్నవరం సింధు అదర్శ్‌రెడ్డి, జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ బాలయ్య కాలనీ వాసులకు హామీనిచ్చారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

అంగన్‌వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలి

జహీరాబాద్ టౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్యోగులుగా గుర్తించాలని సీడీపీఓ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీసవేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ యూనియన్ నాయకులు నాగమణి, అమృత, జగదాంబ, రెహెన పాల్గొన్నారు.